# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.14.11.2024.

## లయోలా కళాశాల యాజమాన్యం తో మరియు వాకర్స్ తో సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి ఎస్. గారు

గత నాలుగు రోజులుగా లయోలా కళాశాల యాజమాన్యం మరియూ వాకర్స్ మధ్య జరుగుతున్న ఘటనల పట్ల సీపీ గారు అసహనం వ్యక్తం చేస్తూ ఇట్టి ఘటనలు సమాజ శ్రేయస్కరం కాబోదని తెలియచేసారు.

కళాశాల యాజమాన్యం ఒక నిర్ణయం తీసుకొనే వరకు వాకర్స్ వేచి వుండాలని తెలియ చేశారు. కొందరు వాకర్స్ గేట్లను తోసుకుంటూ లోపలికి వెళ్ళటం, కళాశాల యాజమాన్యం పట్ల అనుచితం గా ప్రవర్తించడం మంచిది కాదని ఉద్బోదించారు. అదే సమయంలో కళాశాల యాజమాన్యం కూడా సహృదయం తో ఆలోచించాలని విన్నవించారు.

యాజమాన్యం తదుపరి నిర్ణయం వెల్లడించే వరకు సంయమనం పాటించాలని నగర పోలీస్ కమిషనర్ గారు వాకర్స్ ను కోరారు. సోషల్ మీడియాలో కొందరు కళాశాల యాజమాన్యం పట్ల ద్వేషాన్ని ప్రేరేపించడం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

* * *